# ఆంధ్రప్రదేశ్ పట్టణ సామాజిక సంస్థలు

పట్టణ పేదరికం నిర్మూలించుటకు గాను ప్రభుత్వం ప్రభుత్వం అమలు పరచిన అన్ని పథకాలను, అనుభవాలను దృష్టిలో వుంచుకొని అన్ని పట్టణాలలో ఉన్న పేద, నిరుపేద మహిళలతో సంఘాలను, సమాఖ్యలను ఏర్పాటు చేసి, బలోపేతం చేసి, తగిన శిక్షణా కార్యక్రమాలు ఇచ్చి మహిళలు సామాజిక, ఆర్థిక స్వావలంబన దిశలో పయనించుటకు అవసరమైన చేయూతనిచ్చి తద్వారా సేవలను అందించే ఉద్దేశ్యంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అనే మిషన్‌ను - జి.ఒ.ఎం.ఎస్.నెం. 414, తేది. 4.6.2007న ఏర్పాటు చేయడం జరిగింది.

- **పట్టణ సమాఖ్యాలు - 129**
  - స్లమ్ సమాఖ్యాల పటిష్టతకు తోడ్పడునివ్వడం
  - స్లమ్ సమాఖ్యాలకు శిక్షణ మరియు ఆడిట్
  - ఇతర కార్యక్రమాల అమలుకు ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలతో అనుసంధానం
  - సి.ఆర్.పి. ద్వారా సంఘాల, సమాఖ్యాల పటిష్టత
  - ఆరోగ్య శిబిరములు నిర్వహణ
  - సామాజిక భద్రత కార్యక్రమాల అమలు

- **స్లమ్ సమాఖ్యాలు - 6046**
  - సంఘం పటిష్టత
  - సంఘాలకు అవసర నిమిత్తము ఆర్థిక సహాయము
  - సంఘాలకు శిక్షణలు, గ్రేడింగ్ మరియు ఆడిట్ చేయడము
  - సంఘాలకు - పేద ప్రాంత స్థాయిలో, ఇతరత్రా కార్యక్రమాలు అమలు చేయడం
  - మౌళిక సదుపాయాలు
  - పారిశుద్యం
  - సాంఘిక భద్రత కార్యక్రమాలు
  - సంఘాల పని తీరును పర్యవేక్షించడం

- స్వయం సహాయక సంఘాలు - 1,82,000
  - పొదుపు మరియు అప్పు కార్యక్రమాలు
  - సంఘ స్థాయిలో - ఇతర కార్యక్రమాలు

## సంఘాల పనితీరు

- ప్రతి నెల సంఘ, సమాఖ్యల స్థాయిలో నిర్ణీత తేదీల ప్రకారం సమావేశాలు జరుగుతుంటాయి.
- మాస నివేధికలు ద్వారా సంఘాలు, సమాఖ్యల పర్యవేక్షణ జరుగుతుంది.
- సంఘాలు సమాఖ్యలను క్షేత్రస్థాయిలో సందర్శించి శిక్షణలిచ్చి బలోపేతం చేయడానికి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ విధానమును అమలు పరచడం జరుగుతుంది.
- సబ్జెక్ట్ వారిగా నైపుణ్యం కలిగిన సంఘ సభ్యులనే కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌గా గుర్తించి శిక్షణలు ఇవ్వడం జరుగుతుంది. ఈ సి.ఆర్.పి.లు వెళ్లి సంఘాలకు, సమాఖ్యాలకు శిక్షణలు ఇవ్వడం జరుగుతుంది.
- స్లమ్ సమాఖ్యలు, పట్టణ సమాఖ్యలు ఏర్పాటు అయిన వెంటనే వీటి నిర్వాహణ చేయడానికి ఆర్.పి.ని మేనేజర్‌గా ఎంపిక చేసుకుంటారు.
- స్లమ్ సమాఖ్య, పట్టణ సమాఖ్యలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్‌కి మేనేజిరియల్ సపోర్టు 3 సంవత్సరాలకు మంజూరు చేయడం జరుగుతుంది.
- స్లమ్ సమాఖ్యలు, పట్టణ సమాఖ్యలు ఏర్పాటు అయిన వెంటనే రిజిస్ట్రేషన్ చేయించడం మరియు ప్రతి సంవత్సరము ఆడిట్ చేసి రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించడం జరుగుతుంది.
- రిజిస్ట్రేషన్ కాబడిన సమాఖ్యాలకు వారి పొదుపును ఆధారం చేసుకొని 50,000 పొదుపు ఉన్న యెడల 50,000 సి.ఇ.ఎఫ్ మంజూరు చేయడం జరుగుతుంది.

## బ్యాంకు లీకేజి

- **మొదటి విడత**
  - సంఘం ఏర్పాటైన 6 నెలల తరువాత సంఘాలకు మొదటి విడతలోను లోను వస్తుంది
  - గ్రూపుకు రూ. 50,000 నుండి రూ 1,50,000 వరకు వస్తుంది
  - సంఘాల పొదుపులకు కార్పస్‌కు 1-4 రెట్లు గాని లేదా రూ. 75000 గాని (ఏది ఎక్కువైతే) దానికి బ్యాంకు లింకేజి ఇవ్వడం జరుగుతుంది.

- **రెండవ విడత**
  - మొదటి విడతలోను తీసుకున్న 12 నెలల తరువాత రెండవ విడత లోను ఇవ్వడం జరుగుతుంది.
  - ఒక గ్రూపుకు రూ. 1,50,000 నుంచి రూ. 3,25,000 లోను ఇవ్వడం జరుగుతుంది.
  - సంఘాల పొదుపు, కార్పొస్ కు 1 నుంచి 10 రెట్లు కానీ లేదా రూ. 1,50,000 నుంచి రూ, 2,50,000 (ఏది ఎక్కువైతే) దాని ప్రకారం లోను ఇవ్వడం జరుగుతుంది.
- **మూడవ విడత**
  - రెండవ విడత లోను పూర్తయిన 18 నెలల తరువాత సూక్ష్మ రుణ ప్రణాళిక (MCP) ఆధారంగా ఒక్కొక్క గ్రూపునకు రూ. 5,00,000 వరకు లోను ఇవ్వడం జరుగుతుంది.

# వడ్డీలేని ఋణాలు

- వడ్డీలేని ఋణాలు పథకము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1.1.2012 నుండి ఆచరణలోకి తెచ్చింది. ఈ పథకము అమలు తేదీ నాటికి స్వయం సహాయక సంఘాలు తీసుకుని నిలువ ఉన్న బ్యాంకు ఋణాలు అన్నింటికి మరియు 1.1.2012 తరువాత తీసుకున్న ఋణాలకు వడ్డీలేని ఋణము వర్తిస్తుంది.
  - బ్యాంకు నుండి తీసుకున్న ఋణాలు క్రమం తప్పకుండా వాయిదాలను చెల్లించే సంఘాలకు మాత్రమే వడ్డీలేని ఋణాలు ఇవ్వడం జరుగుతుంది.

## స్త్రీ నిధి

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము పట్టణ, గ్రామీణ మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత నిచ్చుటకు స్త్రీ నిధి బ్యాంకు ఏర్పాటు చేయబడింది. సంఘాలకు బ్యాంకు ఋణాలకు అదనంగా అత్యవసరాలకు కావల్సినన ఋణము మంజూరు చేయుట. పట్టణ సమాఖ్యలు రూ. 10 లక్షలు వాటా ధనముగాను మరియు రూ. 10000 సభ్యత్వ రుసుముగా చెల్లించిన పిదప స్త్రీ నిధిలో సభ్యత్వానికి అర్హులవుతారు.
- సంఘాలు, సమాఖ్యలు గ్రేడింగ్ చేసిన పిమ్మట ఎ నుండి డి వరకు గ్రేడింగ్ పొందిన వారు మరియు సమృద్ధి డిపాజిట్లు సంఘానికి నెలకు రూ. 100 చొప్పున చెల్లించిన సంఘాలు స్త్రీ నిధి ద్వారా ఋణాలు పొంద గలుగుతారు.

**అప్పు పరిమితులు**

- ఎ గ్రేడు పట్టణ సమాఖ్యకు రూ. 150 లక్షలు
- బి గ్రేడు పట్టణ సమాఖ్యకు రూ. 10 లక్షలు
- సి గ్రేడు సంఘానికి రూ. 1,50,000

# సామాజిక భద్రత

## జనశ్రీ భీమాయోజన

- ☐ అర్హతలు : 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపుగా ఉన్న సంఘ సభ్యురాలు, భర్త ఈ పథకములో చేరుటకు అర్హులు. కుటుంబానికి ఒక్క పాలసీ మాత్రమే.
- ☐ ప్రీమియం : మెంబరు రూ. 115 (రూ. 100 ఎల్.ఐ.సి.కి, రూ. 15 సేవా రుసుము) చెల్లిస్తే భారత ప్రభుత్వం వారు మరో రూ. 100 సబ్సిడీ చెల్లించబడును. ఈ రూ. 200 ప్రీమియంగా ఎల్.ఐ.సి. వారికి చెల్లించబడుతుంది.
- ☐ స్కాలర్ షిప్: ఇప్పటి వరకు 1.21 లక్షల పిల్లలకు స్కాలర్‌షిప్ ఇవ్వడం జరిగింది.

## అభయహస్తము

☐ స్వయం సహాయక సభ్యులు 60 సంవత్సరాలు దాటిన తరువాత కష్టపడే శక్తి లేక సంపాదించే శక్తి లేక కుటుంబ సభ్యుల పై ఆధార పడే దశలో వృద్ధాప్యంలో గౌరవ ప్రదమైన జీతం అందించేందుకు రూపొందించిన పథకమే అభయహస్తం.

- ఇందులో చేరిన సభ్యులు సంవత్సరానికి రూ. 365 చెల్లిస్తే దానికి సమానంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సహ వాటా ధనంగా మరో రూ. 365 చెల్లించును.
- ఈ విధంగా వాటా ధనం చెల్లించిన సభ్యురాలు 60 సంవత్సరాలు దాటిన తరువాత కనీస ఫించను నెలకు రూ. 500 పొందే అవకాశం కలదు.
- సహజ మరణం సంభవిస్తే రూ. 30,000
- ప్రమాదవశాత్తు మరణిస్తే - రూ. 75,000
- పాక్షిక అంగవైకల్యం - రూ. 37,500
- నమోదు అయిన వ్యక్తి కుటుంబంలో 9వ తరగతి నుండి ఇంటర్ మరియు ఐ.టి.ఐ. చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ. 1200 చొప్పున స్కాలర్‌షిప్ అందించబడుతుంది.

**జీవనోపాధులు**

- ప్రతి పట్టణములో సంఘాల జీవనోపాధుల సర్వే చేయించడం జరిగింది.
- సర్వే ద్వారా గుర్తించిన ఆశక్తి ఉన్న సంఘాలకు స్కిల్ ట్రైనింగ్స్ ఇప్పించడం జరుగుతుంది.
- మార్కెటింగ్ నైపుణ్యాలను పెంపొందించడం
- రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, రీజనల్ స్థాయిలలోని ఎగ్జిబిషన్స్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యము కల్పించడం
- అశక్తి ఉన్న మహిళ అందరికి **EDP** పై శిక్షణ ఇప్పించడం

# సామాజిక ఆరోగ్యము మరియు పోషణ

- పట్టణ పేద మహిళల ఆరోగ్యం పైన సరియైన అవగాహన లేక అనేక అనారోగ్యాల బారిన పడుతున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు పేదల జీవనోపాధి కొరకు పట్టణాలకు వలసలు రావడము, వారు నివసించే ప్రాంతాలలో జన సాంద్రత ఎక్కువగా ఉండటం వలన కనీస అవసరాలు అయిన నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రతకు తగిన సేవలు పొందలేకపోతున్నారు. దీనిని అధికమించడానికి సంపూర్ణ ఆరోగ్యము కొరకు మెప్మా ద్వారా ఆరోగ్యము మరియు పోషణ పై పనిచేయడం జరుగుతుంది.

| | |
|---|---|
| ఆరోగ్య పొదుపులు | అత్యవసర ఆరోగ్య ఖర్చులకు అధిక వడ్డీల బారిన పడకుండా సంఘ సభ్యులు ఆరోగ్యాన్ని కాపాడుకొనుట. |
| హెల్త్ క్యాంపులు | ఆరోగ్య సదుపాయాలు లేని స్లమ్‌లు **DM&HO** మరియు కార్పొరేట్ హాస్పిటల్స్ ద్వారా క్యాంపులు నిర్వహించుట. |
| ఆరోగ్య, పి.ఆర్.పి.ల వ్యూహం | ప్రతి స్లమ్ సమాఖ్యకి ఒక ఆరోగ్య సి.ఆర్.పి.ని గుర్తించి శిక్షణ ఇవ్వడం జరిగింది. |
| **NUHM** | జాతీయ ఆరోగ్య పట్టణ మిషన్ 50000 జనాభా ఉన్న ప్రతి పట్టణములో అమలు చేయడం జరుగుతుంది. |
| మహిళా ఆరోగ్య సమితి | ప్రతి స్లమ్ సమాఖ్య స్థాయిలో మహిళా ఆరోగ్య సమితిలను ఏర్పాటు చేసి వీటి ద్వారా ఆరోగ్య సేవలను అందజేయడము. |
| హెల్త్ క్యాంపులు | కన్వర్‌జెన్స్ ద్వారా ఆరోగ్య క్యాంపులను నిర్వహించడం. |
| అర్బన్ హెల్త్ సెంటర్స్ | స్లమ్ స్థాయిలో అర్బన్ హెల్త్ సెంటర్స్ లేని చోట్ల ఏర్పాటు చేయడం, ఉన్న వాటిని బలోపేతం చేయడం. |

## జెండరు

- పట్టణ స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో సోషల్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.
- మహిళలకు సంబంధించిన కుటుంబ సమస్యలను మరియు ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరించడం.
- ఇప్పటి వరకు 873 సోషల్ యాక్షన్ సి.ఆర్.పి.లను గుర్తించి శిక్షణలు ఇవ్వడం జరిగింది.
- ఇప్పటి వరకు 4.50 లక్షల కేసులను కుటుంబ సమస్యల మరియు ఇతర సమస్యల గుర్తించడం జరిగింది. ఇందులో 3.70 లక్షల కేసులను పరిష్కరించడం జరిగింది.

## విభిన్న ప్రతిభావంతులు (PWD) అభివృద్ధి మరియు సాధికారత

- విభిన్న ప్రతిభావంతులు గుర్తించి సంఘాలు సమాఖ్యలుగా ఏర్పాటు చేయడం
- అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులు సంఘాలకు బ్యాంకు ఋణాలు పొందేలా చూడడం.
- భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి వారి సహకారంతో శిబిరాలు నిర్వహించి తద్వారా కృత్రిమ అవయవాలు, మూడు చక్రాల బండ్లు పంపిణీ.
- వికలత్వ, ధృవీకరణ శిబిరాలు నిర్వహించి అందరు విభిన్న ప్రతిభావంతులు (సదరాం) మెడికల్ బోర్డు సర్టిఫికేట్లు పొందేలా చూడడం.

## విభిన్న ప్రతిభావంతులు శస్త్రచికిత్స

- ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులతో అనుసంధానమై పోలియో, గ్రహణమొర్రి ఉన్న పిల్లలకి శస్త్ర చికిత్స చేసి సరిచేయించడం.